# కలిసి ఉంటే...

రంగడంటే ఆపేటంతా హడల్!

రంగడంటే వట్టిరంగడు కాదు. రౌడీ రంగడు. ఆరడుగుల మనిషి. వస్తాదులా ఉంటాడు. ఆ పేట మొత్తం మీద వాడంతటి బలవంతుడు లేడని ఆపేటలో ప్రజల అభిప్రాయం. అందుకే వాడంటే భయం. రంగడికి పెళ్ళాం, పిల్లలూ లేరు. ఇల్లూ, వాకిలీ లేదు. సోవమ్మ ఇంటిలో అద్దెకుంటున్నాడు. వాడు సోవమ్మకు అద్దెకడుతున్నాడంటే ఎవ్వరూ నమ్మరు. ఎందుకంటే వాడు పుచ్చుకునే బాబతేగాని, ఇచ్చే బాపతు కాదని అందరికీ తెలుసు. అద్దెకట్టక పోయినా సోవమ్మ వాడ్ని పొమ్మనదు. అలా అంటే వాడు తంతాడని భయం. రంగడికి పనీ పాటీ లేదు. వాడికి చేయవలసిన అవుసరం కూడా లేదు. మూడు పూటలా భోజనానికి శెట్టిహోటల్లో హాజరై పోతాడు. బీడీలకూ, సోడాలకూ నారాయుడు కొట్టు ఉండనే ఉంది. రావి చెట్టుక్రింద రిక్షాలు పెట్టుకుంటే వాడికి రౌడీ మామూళ్ళు ఇవ్వాలి. అలా ఎవడైనా ఇవ్వక పోతే వాడికి కాలో, చెయ్యో విరుగుడ్డి. అంతవరకూ గ్యారంటీ. అందుకే రంగడి జోలికి ఎవరూ పోరు. వాడు అడిగిందల్లా సమర్పించుకుంటారు. అప్పుడప్పుడూ వాడు ఆపేటలో స్త్రీలను బలాత్కరించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయినా వాడ్ని ఎదిరించే మగాడు లేడు ఆపేటలో. రంగడు మకుటంలేని మహారాజులా చలామణీ అయి పోతున్నాడక్కడ.

రాముడికి రంగడంటే మహాకోపం. నిజానికి వాడంటే అందరికీ కోపమే! కాని వాడ్ని ఎవరూ ఏంచేయలేక పోతున్నారు. రాముడంటే దేవుడు కాదు. వట్టిరాముడు... రిక్షా రాముడూ. రాముడు రిక్షా ఎక్కిన దగ్గరనుంచీ, ఇప్పటి వరకూ రంగడికి పైకం కడుతూనే ఉన్నాడు అందరిలాగానే! రావిచెట్టు క్రింద రిక్షాపెట్టు కున్నందుకు రంగడి కెందుకు పైకం చెల్లించాలో వాడి కర్థం కాలేదు. అయినా చెల్లిస్తూనే ఉన్నాడు. "వాడి కసలు డబ్బు లెందు కివ్వాలి?" అని సాటిరిక్షావాళ్ళను చాలా సార్లు అడిగాడు రాముడు. "ఇచ్చి తీరవలసిందే! లేకపోతే, వాడు మంచి వాడుకాదు" అని సాటి రిక్షావాళ్ళ జవాబు. 'నలుగురితో నారాయణా!' అనికదా సామెత. అందుకే నలుగురు రిక్షావాళ్ళలాగా, వాడూ మామూళ్ళు చెల్లిస్తున్నాడు రంగడికి.

♦ ♦ ♦

ప్రొద్దుటి నుంచీ రాముడికి ఒక బేరం కూడా తగలలేదు.

ఎంతసేపు ఎదురు చూసినా ఎవ్వడూ, వాడి రిక్షా ఎక్కిన పాపాన పోలేదు. రాముడి రిక్షాకు బేరం ఉన్నా, లేకున్నా ఎంకటసావికి మటుకు అద్దె కట్టి తీరవలసిందే! ఎంకటసావి రిక్షా ఓనరు. రాముడి రిక్షాకే కాదు, ఆ ఊళ్ళో ఉన్న రిక్షాలన్నింటికీ కూడా ఎంకటసావే ఓనరు. ఎంకటసావి పరమ దుర్మార్గుడు. దయా, దాక్షిణ్యాం లేదు. రిక్షవాళ్ళకు బేరాలున్నా, లేకపోయినా ఎంకటసావికి మటుకు అద్దె కట్టితీరవలసిందే! ఎంకటసావి ఒక్క రిక్షాలకే ఓనరు కాదు. ఆ ఊళ్ళో ఉన్న మూడు సారాపాకలకీ కూడా హెడ్డే.

రాముడు రిక్షాలో కూర్చొని ఆలోచిస్తున్నాడు ఎంకటసావికి అద్దె ఎలా కట్టాలా అని!

రచన :

శ్రీ వెంపలి వెంకట శివప్రసాద్.

కిర్రుచెప్పుల సడి వినపడగానే రాముడు తలపైకెత్తి ముందుకు చూసాడు. ఎదురుగా... వాడొస్తున్నాడు, ఎంకటసావి కాదు. రంగడు... రౌడీ రంగడు వాళ్ళంతా తలో పావలా తీసి ఇచ్చేస్తున్నారు, రాముడి వంతొచ్చింది. రాముడి దగ్గర ఒక్క పైసా కూడా లేదు. ఆసంగతే రంగడితో చెప్పాడు. "లేక పోతే అప్పు చేసియియ్" రంగడు దబాయిస్తున్నాడు. వాడికి అప్పుచేసి ఎందుకివ్వాలో అర్థం కావడం లేదు రాముడికి. అసలిన్నాళ్ళ బట్టీ తను వాడికి డబ్బులెందుకిస్తూన్నాడో కూడా అర్థం కాలేదు.

ఈ మనుషులు గొర్రెల్లాంటివాళ్ళు ఒకడేది చేస్తే అంతా అదే చేస్తారు. ఒకడు భయపడి వాడికి డబ్బులిస్తే అంతా ఇస్తారు. ఒకడు తిరుగుబాటుచేస్తే?...రాముడి మస్తిష్కంలో మెరుపు మెరిసింది. ఒకడు తిరుగు బాటుచేస్తే...అప్పుడూ అంతా అదే చేసారు, చేస్తారు——చేసితీరుతారు.

"ఊఁ పావలా తే!" రంగడు దబాయిస్తున్నాడు. "నీ కెందు కివ్వాలి? రావిచెట్టు క్రింద రిక్షాలు పెట్టుకుంటే డబ్బులు నీ కెందుకివ్వాలి? ఈజాగా ఏవన్నా నీబాబుదా?" రాముడు ఆవేశంగా అరుస్తున్నాడు. "ఏం కూశావురా ఎదవ నాయాలా!" అంటూ రంగడు రాముడ్ని కాలితో తన్నాడు. రాముడు అందరిలా తన్నులు తిని ఊరుకోలేదు. తన్నినకాలు పట్టుకొని తిప్పేసాడు అంతే? రంగడు గిజగిజలాడిపోయాడు. రాముడు ప్రాణాలకు తెగించి, రంగడితో హోరాహోరీ పోరాడుతున్నాడు. "సూత్తారేట్రా సన్నాసుల్లారా తలా ఒక సెయ్యేయ్యండెహె" ఎవడో రాముడికి సహాయ మొచ్చాడు అంతే! వాళ్ళంతా రంగడ్ని చితకబాదారు, ఫలితంగా రండికి ఒక కాలు, ఒక చెయ్యి అదుపు తప్పాయి ఇప్పుడు పేటలో వాడు రౌడీ రంగడు కాదు. కుంటికులాసం. చిన్న పిల్లలు ఎగతాళిగా పిలుస్తారు.


Phones: Office: 22168
Resi. : 32518

Grams: "PALASIRAMA"

**"SVF"** ఎలెక్ట్రికల్ మోటారులు **"SVF"** సెంట్రిఫ్యూగల్ పంపులు.

స్లైడ్ రీల్సు మరియు **W-I** స్ప్లిట్ పుల్లీస్.



మీ వ్యవసాయానికి కావలసిన నీళ్ళను, అతి సులువుగా సరఫరా చేయగలదు.



——: వివరములకు :——

**Sri Venkatesa Foundry**
9-152, Patel Road,
COIMBATORE-641 009.

Sales Branch:
**Sri Venkatesa Foundry**
12-A, Thambu Chetty Street,
MADRAS-600 001.